# మద్రాసు మహాజనసభను ఎవరు స్థాపించారు?

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

## భారతీయ సాంస్కృతిక, సాంఘిక, మత, రాజకీయ చైతన్యం

1. భారతీయ 'సాంస్కృతిక పునరుజ్జీవన పిత'గా ఎవరిని పేర్కొంటారు?
1) రాజా రామ్మోహన్ రాయ్
2) మహాదేవ గోవింద రనడే
3) జ్యోతిబాపూలే 4) నారాయణ గురు

2. రాజారామ్మోహన్‌రాయ్ కృషితో విలియం బెంటింక్ సతీ సహగమన నిషేధ చట్టాన్ని ఎప్పుడు చేశారు?
1) 1830 జనవరి 3 2) 1829 డిసెంబర్ 4
3) 1828 మే 5 4) 1831 అక్టోబర్ 6

3. రామ్మోహన్‌రాయ్‌కు 'రాజా' అనే బిరుదు నిచ్చి తన పెన్షన్ కోసం ఇంగ్లండ్‌కు రాయబారిగా పంపిన మొఘల్ చక్రవర్తి ఎవరు?
1) బహదూర్ షా–2
2) మహ్మద్ షా–2
3) ఆలం షా – 2 4) అక్బర్ – 2

4. భారతీయులు స్థాపించి, భారతీయులే నిర్వహించి, భారతీయుల సంపాదకత్వంలో వెలువడిన మొదటి పత్రిక ఏది?
1) సంవాద కౌముది
2) మిరాత్ –ఉల్–అక్బర్
3) ఇండియన్ మిర్రర్ 4) ఉద్బోధన

5. తత్వరంజని/ తత్వబోధిని సభ స్థాపకుడు ఎవరు?
1) ద్వారకానాథ్ ఠాగూర్
2) రామచంద్ర విద్యా వాగీస్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) కేశవ చంద్రసేన్

6. 1829లో బ్రహ్మసమాజంగా మారిన 'ఆత్మీయసభ'ను రామ్మోహన్‌రాయ్ ఎప్పుడు స్థాపించారు?
1) 1815 2) 1816 3) 1820 4) 1825

7. బ్రహ్మసమాజంలో వివిధ శాఖలు, స్థాపకులకు సంబంధించి సరైన జత గుర్తించండి.
ఎ) ఆది బ్రహ్మసమాజం – దేవేంద్రనాథ్ ఠాగూర్
బి) భారతీయ బ్రహ్మసమాజం – కేశవ చంద్రసేన్
సి) సాధారణ బ్రహ్మసమాజం – ఆనందమోహన్ బోస్
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

8. పశ్చిమ భారత సాంస్కృతిక పునరుజ్జీవన పితగా ఎవరిని పిలుస్తారు?
1) ఆత్మారాం పాండురంగ
2) మహాదేవ గోవింద రనడే
3) ఆర్.జి. భండార్కర్
4) జి.జి. అగార్కర్

9. ద్వైవారాధన, సమాజ సంస్కరణ ముఖ్య లక్ష్యాలుగా 1867లో స్థాపించిన సంస్థ ఏది?
1) బ్రహ్మసమాజం 2) రామకృష్ణ మఠం
3) ప్రార్థనా సమాజం
4) దివ్యజ్ఞాన సమాజం

10. కింది సంస్థలు, స్థాపకులతో జతపర్చండి.
1) వేద సమాజం
2) సత్యశోధక సమాజం
3) దివ్యజ్ఞాన సమాజం
4) ఆర్య సమాజం
5) దేవసమాజం
ఎ) శ్రీధర్లు నాయుడు
బి) జ్యోతిబా పూలే
సి) బ్లావట్‌స్కీ, కల్నల్ ఓల్కాట్
డి) దయానంద సరస్వతి
ఇ) శివనారాయణ అగ్నిహోత్రి
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–సి, 2–ఇ, 3–ఎ, 4–బి, 5–డి
4) 1–డి, 2–బి, 3–సి, 4–ఇ, 5–ఎ

11. హిందూ సనాతన ధర్మాన్ని తీవ్రంగా విమర్శించి 'లోక హితవాది'గా పేరొందిన వారు ఎవరు?
1) తులసీరామ్ 2) శివనారాయణ్
3) గోపాల హరిదేశ్‌ముఖ్
4) అగార్కర్

12. వివేకానంద స్థాపించిన పత్రిక ఏది?
1) ఉద్బోధన 2) ప్రబుద్ధ భారత్
3) 1, 2 4) పైవేవీకాదు

13. దయానంద సరస్వతి రచించిన గ్రంథం ఏది?
1) సత్యార్థ ప్రకాశిక 2) వేదభాష్య
3) వేదభాష్య భూమిక 4) పైవన్నీ

14. కింది సంస్థలను, వాటి స్థాపకులతో జతపర్చండి.
1) సోషల్ సర్వీస్ లీగ్
2) సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ
3) రాధాస్వామి సత్సంగ్
4) డెక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ
5) సేవాసమితి
ఎ) ఎన్.ఎం.జోషి
బి) గోపాలకృష్ణ గోఖలే
సి) శివదయాళ్ సాహెబ్
డి) జి.జి. అగార్కర్, రనడే
ఇ) హృదయ్ నాథ్ కుంజ్రు
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–డి, 2–ఎ, 3–ఇ, 4–బి, 5–సి
4) 1–సి, 2–ఇ, 3–ఎ, 4–డి, 5–బి

15. క్రైస్తవమత ప్రభావం లేని ఆంగ్ల విద్యను అందించడానికి ఉద్దేశించిన దయానంద ఆంగ్లో వేదిక్ విద్యాసంస్థల స్థాపనలో ప్రముఖ పాత్ర వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) ఎన్.ఎం.జోషి
3) లాలా హన్సరాజ్ 4) శివదయాళ్

16. మద్రాసు మహాజనసభను ఎవరు స్థాపించారు?
1) జి. సుబ్రమణ్య అయ్యర్
2) ఎం. వీరరాఘవాచారి
3) ఆనందాచార్యులు
4) పైవారందరూ

17. కింది రచనలను వాటి రచయితలతో జతపర్చండి.
1) గులాంగిరి
2) గిఫ్ట్ టు మోనోథీస్ట్స్
3) ధర్మవివేచన
4) ఎ థీస్ట్స్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్
5) బ్రహ్మోధర్మ
ఎ) జ్యోతిబా పూలే
బి) రాజా రామ్మోహన్ రాయ్
సి) దాదోబా పాండురంగ్
డి) ఎం.జి. రనడే
ఇ) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–డి, 2–సి, 3–ఇ, 4–బి, 5–ఎ
4) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి, 5–ఇ

18. హిందూ మహాసభ వివిధ దశల్లోని సరైనది గుర్తించండి.
1) పంజాబ్ హిందూ కాన్ఫరెన్స్ – 1909
2) సర్వదేశిక్ హిందూ సభ – 1915
3) అఖిల భారత హిందూ మహాసభ – 1921
4) పైవన్నీ

19. ప్రముఖ ఉద్యమాలు, స్థాపకులకు సంబంధించి సరైనది గుర్తించండి.
ఎ) శుద్ధి ఉద్యమం – ఆర్య సమాజం
బి) యంగ్ బెంగాల్ ఉద్యమం – హెన్రీ డిరాజియో
సి) అరవిపురా ఉద్యమం – శ్రీ నారాయణ గురు
డి) ఆత్మగౌరవ ఉద్యమం – పెరియార్ రామస్వామి నాయకర్
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

20. రహ్నుమయి మజ్దయాస్నన్ సభ ఏ మత సంస్కరణ కోసం ప్రయత్నించింది?
1) పార్శీ మతం 2) సిక్కు మతం
3) జైన మతం 4) క్రైస్తవ మతం

21. ప్రముఖ పత్రికలు, స్థాపకుల సరైన జత గుర్తించండి.
1) మిరాత్ – ఉల్ – అక్బర్ – రాజా రామ్మోహన్‌రాయ్
2) రాస్ట్ గోఫ్తర్ – దాదాబాయి నౌరోజీ
3) కుడి అరసు – పెరియార్ రామస్వామి
4) పైవన్నీ

22. సాంఘికంగా బహిష్కరణకు గురైన స్త్రీలు, వితంతువుల సంక్షేమానికి 'సేవాసదన్'ను 1885లో స్థాపించిన వ్యక్తి ఎవరు?
1) రఘునాథరావు
2) బెహరాంజీ ఎమ్.మలబారి
3) జె.బి. వాచా 4) ఎస్.ఎస్.బెంగాలీ

23. రూపంలేని దేవుడిని ఆరాధించడమే లక్ష్యంగా, విగ్రహారాధనను వ్యతిరేకిస్తూ నిరంకారీ ఉద్యమాన్ని స్థాపించిందెవరు?
1) బాబా దయాల్ దాస్
2) పద్మనాభ పిళ్లై 3) రామకృష్ణ పిళ్లై
4) బాబారామ్‌సింగ్

24. బ్రాహ్మణ వ్యతిరేకతతో 'ప్రజామిత్ర మండలి' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) ముకుందరావు పాటిల్ 2) సి.ఆర్.రెడ్డి
3) భాస్కరరావు జాదవ్
4) సాహూ మహరాజ్

25. 1873లో అమృతసర్‌లో 'సింగ్‌సభ'ను స్థాపించింది ఎవరు?
1) ఠాకూర్‌సింగ్
2) జియాని జియాన్ సింగ్
3) 1, 2 4) పైవేవీకాదు

26. ఎవరి కృషితో 1856లో డల్హౌసీ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు 'హిందూ వితంతు పునర్వివాహ చట్టం' చేశారు?
1) ఈశ్వర చంద్ర విద్యాసాగర్
2) కందుకూరి వీరేశలింగం పంతులు
3) 1, 2 4) పై ఎవరూ కాదు

27. వితంతు విద్యను ప్రోత్సహించడానికి పుణేలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) పండిత రమాబాయి
2) సావిత్రిపూలే 3) గంగాబాయి
4) జె.ఇ.డి. బెథూనే

28. మొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఎప్పుడు స్థాపించారు?
1) 1915 2) 1916
3) 1917 4) 1918

29. కింది మహిళా సంస్థలను వాటి స్థాపకులతో జతపర్చండి.
1) భారత స్త్రీ మండలి
2) ఉమెన్స్ ఇండియన్ అసోసియేషన్
3) ఆర్య మహిళా సభ
4) నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్
5) ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్
ఎ) సరళాదేవి చౌదరాని
బి) దొరతి జినరాజదాస
సి) పండిత రమాబాయి
డి) మెహ్రిబాయి టాటా
ఇ) మార్గరెట్ కజిన్స్
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–డి, 2–ఎ, 3–ఇ, 4–బి, 5–సి
4) 1–సి, 2–ఇ, 3–బి, 4–డి, 5–ఎ

30. కింది ఇస్లాం సంస్కరణ ఉద్యమాలను వాటి స్థాపకులతో జతపర్చండి.
1) టిటుమిర్ ఉద్యమం
2) ఫరా ఈద్ ఉద్యమం
3) అలీఘర్ ఉద్యమం
4) వహాబీ ఉద్యమం
5) దియోబంద్ ఉద్యమం
ఎ) మీర్‌నిహార్ అలీ
బి) హాజీ షరయత్ ఉల్లా
సి) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
డి) సయ్యద్ అహ్మద్ రాయ్‌బరేలీ
ఇ) ఖాసిమ్ ననౌతావి, రషీద్ అహ్మద్ గంగోహి
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి, 5–ఇ
2) 1–ఇ, 2–డి, 3–సి, 4–బి, 5–ఎ
3) 1–డి, 2–ఎ, 3–ఇ, 4–బి, 5–సి
4) 1–సి, 2–ఇ, 3–బి, 4–డి, 5–ఎ

31. అంటరాని వర్గాల దేవాలయ ప్రవేశ బిల్లును కేంద్ర శాసన సభలో ప్రవేశపెట్టింది ఎవరు?
1) రంగా అయ్యర్ 2) అంబేద్కర్
3) టి.కె. మాధవన్ 4) కె. కేలప్పన్

32. మొదటి మహిళా శాసనసభ్యురాలు (మద్రాసు అసెంబ్లీలో)గా నియమితులైన వారు ఎవరు?
1) సుచేతా కృపలానీ 2) ముత్తులక్ష్మీరెడ్డి
3) సరోజినీ నాయుడు 4) సరళాదేవి

33. బ్రాహ్మణేతరుల అభివృద్ధి కోసం స్థాపించిన సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషన్ ఏ పార్టీగా మారింది?
1) జస్టిస్ పార్టీ
2) ద్రవిడ కజగమ్
3) ద్రవిడ మున్నేట్ర కజగమ్
4) అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగమ్

34. 'మానవులకు మతం వద్దు, కులం వద్దు, దేవుడు వద్దు' అనే నినాదాన్నిచ్చింది?
1) శ్రీ నారాయణ గురు
2) సదరన్ అయ్యప్పన్
3) పెరియార్ 4) శివనారాయణ్

35. 'మానవాళికి ఒకేమతం, ఒకే కులం, ఒకే దేవుడు' అనే నినాదం ఎవరిది?
1) వివేకానంద
2) రామకృష్ణ పరమహంస
3) శ్రీనారాయణ గురు
4) తులసీరాం

36. 'ఇండియన్ నేషనల్ సోషల్ కాన్ఫరెన్స్' స్థాపకుడు ఎవరు?
1) రఘునాథరావు 2) ఎం.జి.రనడే
3) 1, 2 4) ఎవరూ కాదు

37. భారతదేశంలో దివ్యజ్ఞాన సమాజ వ్యాప్తికి కృషి చేసిందెవరు?
1) అనిబిసెంట్ 2) మేడం కామా
3) సిస్టర్ నివేదిత 4) మేడం బ్లావట్‌స్కీ

38. ఆంగ్ల విద్యను అభ్యసించిన మొదటితరం యువతను సోక్రటీస్ మాదిరి ప్రభావితం చేసిన వ్యక్తిగా ఎవరిని పేర్కొంటారు?
1) రాజా రామ్మోహన్‌రాయ్
2) హెన్రీ డిరాజియో
3) ద్వారకానాథ్ ఠాగూర్
4) కేశవ చంద్రసేన్

39. బానిసత్వాన్ని 1843లో నిర్మూలించిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) విలియం బెంటింక్ 2) లార్డ్ ఎలిన్‌బరో
3) లార్డ్ డల్హౌసీ 4) లార్డ్ ఆక్లాండ్

40. 1920లో బొంబాయిలో జరిగిన 'ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్' సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్
2) ఎస్.ఎస్.బెంగాలీ
3) మోతీలాల్ నెహ్రూ
4) ఎన్.ఎం. జోషి

41. 'వేదాలకు మరలిపోండి' అనే నినాదం ఎవరిది?
1) వివేకానంద
2) శ్రద్ధానంద
3) దయానంద సరస్వతి
4) ముకుల్‌దాస్

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 4 | 4) 1 | 5) 3 |
| 6) 1 | 7) 1 | 8) 2 | 9) 3 | 10) 1 |
| 11) 3 | 12) 3 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 4 | 17) 1 | 18) 4 | 19) 3 | 20) 1 |
| 21) 4 | 22) 2 | 23) 1 | 24) 2 | 25) 3 |
| 26) 1 | 27) 1 | 28) 2 | 29) 1 | 30) 1 |
| 31) 1 | 32) 2 | 33) 1 | 34) 2 | 35) 3 |
| 36) 3 | 37) 1 | 38) 2 | 39) 2 | 40) 1 |
| 41) 3 | | | | |

RRB Online Tests

సాక్షి
SAKSHI EDUCATION
RRB GROUP-D & NTPC
10+10 Tests With Explanations
• Subscribe one time & Practice any number of times
• Graphical Performance Reports
www.sakshieducation.com